# ఎల్లమ్మ రంగాపురం గ్రామ చరిత్ర



రచన

**జి. యాదగిరి**



వీరభద్ర విగ్రహం

# ఎల్లమ్మ రంగాపురం గ్రామచరిత్ర

రచన

**జి. యాదగిరి**

డిసెంబర్ : 2011

స్వేచ్ఛా ప్రచురణలు - హైదరాబాద్

# ఎల్లమ్మ రంగాపురం గ్రామచరిత్ర

ప్రథమ ముద్రణ : **డిసెంబర్ 2011**

ప్రతులు : **500**

అట్టమీది బొమ్మ : **పాతవూరు షడ్భుజి ఎల్లమ్మ విగ్రహం**

వెల : **రూ. 100 /-**

ప్రతులకు : **గున్న మల్లికార్జున్‌రెడ్డి,** మాజీ సర్పంచ్,

(గ్రా॥) రంగాపురం, (మం॥) వంగూరు. (జిల్లా) మహబూబ్‌నగర్

తెలంగాణ -509349 సెల్ : 9347307694

**జి. యాదగిరి,** విశ్రాంత ఉపన్యాసకుడు,

ఇం.నెం. 1-5-980, ఫ్లాట్ నెం.102,

శాంతిరెసిడెన్సి, ప్రభాత్‌నగర్ - చైతన్యపురి, దిల్‌సుక్‌నగర్

హైదరాబాద్ - 500 060, సెల్ : 9440339917

డి.టి.పి & ప్రింటింగ్

ఓం సాయి గ్రాఫిక్స్

నారాయణగూడ, హైదరాబాద్ -027

ఫోన్ : 27564141, 27560543

# విషయ సూచిక


| | |
|---|---|
| దాచేస్తే దాగని సత్యం – ఎస్. జగన్‌రెడ్డి –సీనియర్ జర్నలిస్ట్ | I |
| సమీక్షణం – కపిలవాయి లింగమూర్తి | IX |
| రంగాపురం గ్రామ చరిత్రపై గ్రామీణుల స్పందన | XII |
| చరిత్రలోకి వెళ్ళేముందు – జి. యాదగిరి | XVII |
| ఎల్లమ్మ రంగాపురం గ్రామచరిత్ర | 1 |
| రంగాపురం గ్రామ పూర్వ చరిత్ర | 2 |
| నూతన గ్రామ నిర్మాణం – గున్న రెడ్డి దొరల పాలన | 8 |
| నైజాం పాలనతో ఇనాంలు | 11 |
| ముఖాముఖి – లింగయ్యా చారితో డా॥ పద్మయ్య ఇంటర్వ్యూ | 13 |
| గ్రామదేవతలు | 37 |
| రంగాపురం కవులు | 47 |
| సాంస్కృతిక కళారంగాల్లో రంగాపురం | 74 |
| రంగాపురంలో పూరుమ్మడి సంబురాలు | 86 |
| 60 సంవత్సరాల నాటి బాలవాణి గ్రంథాలయం | 105 |
| శ్రామిక రంగం: చిక్కొండ్ర (జిల్లెళ్ళ) కురువ జంగయ్యతో ఇంటర్వ్యూ | 107 |
| రంగాపురం గ్రామ అజ్ఞాత విషయాలు–యం.డి. షబ్బీరలీతో ఇంటర్వ్యూ | 112 |
| విద్యారంగం | 116 |
| రాజకీయరంగం | 118 |
| సామాజిక రంగం | 122 |
| భారతదేశ జనాభా గణన 2010 సం॥ రంగాపురం వివరాలు | 123 |
| ప్రభుత్వ పెన్షన్ పథకాలు | 123 |

| | |
|---|---|
| పొదుపు మహిళా సంఘాలు | 124 |
| రంగాపురం గ్రామంలో వివిధ రంగాల్లో మొట్టమొదటి వ్యక్తులు | 125 |
| కీ.శే. శ్రీ పండిత పప్పు లక్ష్మణశాస్త్రి | 126 |
| రంగాపురం గ్రామంలో ప్రభుత్వరంగ ఉద్యోగులు | 127 |
| వంగూరు మండల పటం | 131 |
| రంగాపురం గ్రామంలో ప్రభుత్వేతర రంగ ఉద్యోగులు | 132 |
| ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు – ప్రోత్సాహకాలు | 134 |
| రంగాపురం తాలూకాగా నిర్ధరించే ఉర్దూ రామగిరిసనదు | 137 |
| ఉర్దూ రామగిరి సనదుకు తెలుగు అనువాదం | 138 |
| ఇంటర్నెట్‌లో రంగాపురం ఎల్లమ్మ | 139–140 |
| రంగాపురం ప్రజలనోళ్ళలో నానుతున్న తెలంగాణ సామెతలు కొన్ని | 141 |
| రంగాపురం గ్రామస్థుల నోళ్ళలో నానే పొదుపు కథలు కొన్ని | 145 |
| రంగాపురంలో 02.11.2011నాడు 135 మంది యువశాస్త్రవేత్తల సందడి | 147 |
| ఉద్యమాలు – సంఘాలు | 151 |
| రంగాపురం గ్రామం పట్ల శ్రీమతి గున్న అండాళమ్మ గారి వితరణ | 154 |
| జానపద గాయకులు | 155 |
| ఆదర్శరైతులు | 161 |
| మానవ సంబంధాలు – సంస్కృతి– ఆచార వ్యవహారాలు | 162 |
| రవాణారంగం | 168 |
| విద్యుత్తు–పాలసేకరణ కేంద్రం– సాక్షర భారతి – నల్లాల వివరాలు | 169 |
| పంచాయితీ సమితులు–వంగూరు మండల వివరాలు | 170 |
| సాగునీటి సంఘాల పాలక సంఘం | 171 |
| ఆధార గ్రంథాలు | 172 |
| రంగాపురం ఉపగ్రహచిత్రం | 173 |
| రంగాపురం గ్రామ పటం | 174 |

# ఎల్లమ్మ రంగాపురం గ్రామ చరిత్ర

**పరిచయం :** ఎల్లమ్మ రంగాపురం మహబూబ్‌నగర్ జిల్లాలోని గ్రామం. గ్రామ చరిత్ర తెలుసుకునే ముందు జిల్లాకు సంబంధించిన సమాచారం కొంత తెలుసుకోవడం ఉచితంగా వుంటుంది.

తెలంగాణలో మహబూబ్‌నగర్ జిల్లా వైశాల్యంలో ప్రథమ స్థానంలో వుంది. ఈ జిల్లా 15°–55, 17°–20 ఉత్తర అక్షాంశాలు, 77°–15, 79°–90 తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి వుంది.

మండల వ్యవస్థ ఏర్పడక ముందు ఈ జిల్లా 13 తాలుకాలుగా, 16 పంచాయతీ సమితులుగా ఉండేది. మండల వ్యవస్థ ఏర్పడిన పిదప జిల్లా 64 రెవెన్యూ మండలాలుగా విభజింపబడింది. ఈ 64 రెవెన్యూ మండల కేంద్రాల్లో 64 మండల ప్రజాపరిషత్తులు స్థాపించబడ్డాయి.

**మహబూబ్‌నగర్ నాలుగు రెవెన్యూ డివిజన్లు. అందులో**

| | | |
|---|---|---|
| 1. | మహబూబ్‌నగర్ రెవెన్యూ డివిజన్లో | 19 మండలాలు |
| 2. | నాగర్‌కర్నూల్ డివిజన్లో | 16 మండలాలు |
| 3. | నారాయణ పేట డివిజన్లో | 15 మండలాలు |
| 4. | గద్వాల డివిజన్లో | 14 మండలాలున్నాయి. |

వంగూరు మండల ప్రజాపరిషత్తు మహబూబ్‌నగర్ డివిజన్‌లో వుంది. వంగూరు మండలంలో ప్రస్తుతం 24 గ్రామాలున్నాయి. అందులో రంగాపురం ఒకటి.

**ఉనికి :** నేడు ఎల్లమ్మ రంగాపురం గ్రామం తెలంగాణాలో, మహబూబ్‌నగర్ జిల్లా, పూర్వ కల్వకుర్తి తాలూకా, ప్రస్తుత వంగూరు మండలంలో, మండల కేంద్రానికి పడమట 10 కి.మీ. దూరంలో 16°34'10"–16° 33'40" ఉత్తర అక్షాంశాలు, 78°32'10"–78°32'40" తూర్పు రేఖాంశాల మధ్య, సముద్ర మట్టానికి 1506 అడుగుల ఎత్తున నెలకొని వుంది. ప్రభుత్వ రికార్డుల్లో ఈ గ్రామం పేరు 'రంగాపురం'

అనే వుంది. అనేక రంగాపురాలు ఉండడం మూలానా సులభంగా గుర్తించడం కొరకు ఈ గ్రామం ఎల్లమ్మ గ్రామదేవతతో ప్రసిద్ధి చెందడం వలన ప్రజలు ఎల్లమ్మ రంగాపురంగా పిలుచుకున్నారు.

**ఎల్లలు :–** రంగాపురం గ్రామానికి తూర్పున పోల్కంపల్లి, పడమరన మొకురాల, ఉత్తరాన ఎల్లికల్లు, దక్షిణాన కోనాపురం గ్రామాలు ఉన్నాయి. ఊరికి తూర్పున తప్ప మూడువైపులా కిలోమీటర్ పరిధిలో వడ్డాణంలాగా మూలవాగు చుట్టుకొని వుంది. తూర్పున ఊరుముందు ఊరకుంట (ఊసుకుంట), పడమరలో మొకురాల చెరువు, నైరుతిదిక్కున బుర్రన్న చెరువు (మంగలికుంట) ఉన్నాయి. ఊరకుంట నిండడానికి ఎల్లికల్లు చెరువు కిందినుండి సుమారు 4,5 కి॥మీ॥ పొడవున కట్టుకాల్వ ఏర్పాటు చేయబడింది.

**రంగాపురం గ్రామ పూర్వ చరిత్ర :–** ఇప్పుడున్న రంగాపురం గ్రామానికి దక్షిణాన కి.మీ. దూరంలో కాకతీయుల సామంతులు, వర్ధమానపుర (వడ్డమాను) పాలకులు గోన వంశీయులు క్రీ.శ. 13వ శతాబ్దంలో అంటే 800 సంవత్సరాల నాడు ప్రస్తుతం ఎల్లమ్మ గడ్డలుగా పిలుచుకుంటున్న ప్రాంతంలో "ఎల్లమ్మగుడి"ని నిర్మించారు. ఒక చిన్నగ్రామం కూడా ఉండింది. గ్రామం పేరు 'మోడెంపల్లి'. మోడెం అంటే పాతది, పురాతనమైనది అని అర్థం. అంటే ఈ గ్రామం ప్రాచీనమైందని అర్థమైంది. ఈ పాత గ్రామానికి పడమరలో జాజాలగ్రామ పొలాల్లో గోన వంశీయుల పేర 'గోనోనిపల్లి' అనే గ్రామం పూర్వం ఉండేది. అది ఇప్పుడు డిండి కిందికి తరలిపోయింది. ఆ గ్రామం ప్రస్తుతం లేదు. ఆ గోనరాజులు ఈశాన్యం దిక్కులో ఎల్లపై రక్షకదేవతగా ఎల్లమ్మను ప్రతిష్ఠించారు. కోటగోడ, బురుజు, ఇండ్ల పునాదులు, ఎల్లమ్మ గుడి చుట్టూ ప్రహరిగోడ పునాదులు, కుమ్మరి వామి ఆనవాళ్ళుగా నల్లటి బూడిద, కుండపెంకులు, చిన్నగురుగులు మనకు కనిపిస్తాయి. కట్టతెగి వున్న చెరువును ఎల్లమ్మ చెరువనీ, అక్కడి రాతి గుండ్లను ఎల్లమ్మ రాళ్ళనీ ప్రజలు వ్యవహరిస్తారు. ఈ పాత గ్రామం, గుడీ రంగాపురం శివారు తరి సర్వే నెంబర్ 259లో వున్నాయి. ప్రస్తుతం ఈ గ్రామ ప్రాంతం అంతా వ్యవసాయ పొలాలుగా మారింది.

సుమారు 800 సంవత్సరాలనాడు, కాకతీయుల పరిపాలనా కాలంలో, వారి సామంతులు గోనవంశపురాజులు నిర్మించిన ప్రస్తుత ఎల్లమ్మ శిథిలాలయం, గుడికి

వెనకి వైపున పెద్ద రాతి గుండును ఆసరాగా చేసుకొని రెండు వైపులా చక్కగా మలిచిన రాతి పలకలతో, ముఖ మంటపం, గర్భగుడి మంచి రాతి కడీలతో పటిష్ఠంగా నిర్మించబడింది. దేవాలయ శిఖరం ఇటుక, గచ్చుతో నలుమూలలా శృంగార శిల్పాలతో తీర్చిదిద్దారు. ముఖ మంటపానికి ఇరువైపులా ద్వారా పాలకుల శిల్పాలు, గర్భాలయ ద్వారం పై భాగాన గజలక్ష్మి శిల్పం, గర్భాలయం మూల విగ్రహం పైభాగాన కప్పు బండకు షోడశ దళ పద్మం చెక్కారు. ముఖమంటపం పైకప్పు శిలాఫలకానికి సుమారు రెండు మీటర్ల పొడవున్న పడగవిప్పుకున్న సర్పం చెక్కబడివుంది. ఉత్తరంవైపు రాతిగోడ పలకకు ఏనుగు విగ్రహం చెక్కబడి వుంది.

వరంగల్‌లోని ఎల్లమ్మగుడిని వర్ణించిన తీరులోనే ఇక్కడి ఎల్లమ్మకు తూర్పుదిక్కున కాపలాగా ఉగ్రనగ్నభైరవ విగ్రహం, పడమరన సుమారు వంద గజాల దూరంలో కాపలాగా వీరభద్ర విగ్రహం, గుడికి ఉత్తరాన దుర్గ విగ్రహం, దక్షిణాన కాపలాగా ఒక పెద్దరాతి గుండు పోతరాజుగా ఏర్పరుపబడ్డాయి. గుడికి వాయువ్యంలో శివలింగం, నంది, ఆంజనేయ విగ్రహాలున్నాయి.

గుడి ముందు కుడివైపున సర్పాన్ని కుడిచేతిలో, నాగస్వరాన్ని ఎడమ చేతిలో ధరించిన స్త్రీ విగ్రహం వుంది. పూర్వం నుండీ ప్రజలు ఎల్లమ్మను నాగరూపిణిగా విశ్వసించి ఆరాధిస్తారు. సర్పరూపంలో ఎల్లమ్మ పుట్టలో పుట్టిందని,

**పాట :** **పుట్టలో పుట్టినావూ — ఎల్లమ్మ**
**నీవు పుడమిపై పడ్డవమ్మా — ఎల్లమ్మ**
**నాగుబాముల బట్టినావూ — ఎల్లమ్మ**
**నీవు నడికట్టు వేసినావూ — ఎల్లమ్మ**
**జెర్రి పోతుల బట్టినావూ — ఎల్లమ్మ**
**నీవు జెడకొప్పులు వేసినావూ — ఎల్లమ్మ** – అని పాడుకుంటారు.

అలాగే ఎల్లమ్మ శివపార్వతుల చిన్నకూతురని జానపదుల విశ్వాసం.

**పాట :** **శివుని చిన్న బిడ్డవమ్మా ఎల్లమ్మ–నీవు శివునెల్లి మాతవమ్మా ఎల్లమ్మ**
**పార్వద్దేవి బిడ్డవమ్మా ఎల్లమ్మ–నీవు పరంజోతి తల్లివమ్మా ఎల్లమ్మ**
**పుట్టలో పుట్టినావూ ఎల్లమ్మ – నీవు పుడమిపై పడ్డవమ్మా ఎల్లమ్మ**
**నాగవన్నె చీరలమ్మా ఎల్లమ్మ – నీకు నమిలికండ్ల రైకలమ్మా ఎల్లమ్మ**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=715**